కాలనీల అభివృద్ధికి కృషి చేస్తా

కార్పొరేటర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు

ఉప్పల్, జనవరి 11:కాలనీల అభివృద్ధికి కృషి చేస్తామని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ అన్నారు. నాచారం డివిజన్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో పలువురు ప్రతినిధులు శనివారం కార్పొరేటర్‌ను కలిశారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సేవలు, చేప డుతున్న కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ కోసం భవన నిర్మాణం చేపట్టా లని, ఈమేరకు నిధులు మంజూరు చేసేలా చూడాలని కోరారు. ఈ మేరకు కార్పొరేటర్ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్‌పార్టీ నాయకులు సాయిజెన్ శేఖర్, కమిటీ ప్రతి నిధులు అధ్యక్షులు ప్రేమ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి పడాల సాయిబాబా, నాగేశ్వర్, జగన్నాథమ్, శ్రీశైలం, పోచయ్య, తదిత రులు పాల్గొన్నారు.

డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి

బీఎన్‌రెడ్డినగర్‌లో సీసీ రోడ్డు పనులను ఏఈ స్వరూపతో కలిసి పరిశీలిస్తున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

చర్లపల్లి, జనవరి 11: నియోజకవర్గంలోనే చర్లపల్లి డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని డివిజన్ కార్పొరే టర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని బీఎన్‌రెడ్డిన గర్‌లో చేపట్టిన సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ఏఈ స్వరూప, కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీలో చేపట్టిన పనుల్లో నాణ్యత పాటించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కాలనీవాసులు కార్పొరేటర్ బొంతు శ్రీదేవిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభుగౌడ్, రాజు గౌడ్, శ్రీకాంత్‌యాదవ్, భానుచందర్, శంకర్‌లతో పాటు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రపతి నిలయాన్ని సందర్శించిన విద్యార్థులు

మేడ్చల్, జనవరి 11 : గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైస మ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు శనివారం ఉద్యన్ ఉస్తావ్ కార్యక్రమంలో భాగంగా బొల్లారంలోని రాష్ట్రపతి నిలయాన్ని సందర్శించారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి టీవీ రెడ్డి, డైరెక్టర్ సరోజా రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత, పీఆర్వో రవిసుధాకర్, పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కౌన్సిలర్లపై చైర్‌పర్సన్ వివక్ష

శనివారం ఎన్ఎఫ్‌సీనగర్‌లోని 2వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు ముఖ్యఅతిథులు వస్తారని చెప్పడంతో నిరీక్షిస్తున్న కౌన్సిలర్ రమాదేవి మహిపాల్ గౌడ్, మహిళలు

- నిధుల కేటాయింపులోనూ అదేతీరు
- అధికార పార్టీ కౌన్సిలర్లకు ప్రాధాన్యత
- విపక్ష కౌన్సిలర్ల వార్డుల్లో ముందుకు సాగని అభివృద్ధి పనులు

ఘట్‌కేసర్, జనవరి 11: ఘట్‌కేసర్ మున్సిపాలి టీలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించడంతో పాటు కేటాయించిన అభివృద్ధి పనుల శంకుస్థాపన లలో బీఆర్ఎస్ కౌన్సిలర్లపై చైర్‌పర్సన్ వివక్ష చూపు తున్నారని మున్సిపల్ 2వ వార్డు కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మహిపాల్ గౌడ్ ఆరోపించారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలో రూ.2.20 కోట్ల నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో బీఆర్ఎస్ కౌన్సిలర్లకు నామమాత్రం నిధులు కేటాయించారని కేవలం అధి కార పార్టీ కౌన్సిలర్ల వార్డుల్లో మాత్రమే ముఖ్యఅతిథు లతో శంకుస్థాపనలు చేయించి బీఆర్ఎస్ కౌన్సిలర్లను విస్మరించినట్లు విమర్శించారు.

అభివృద్ధి పనులకు నిధులు అందరికి సమానంగా ఇవ్వాలని,పార్టీలకతీతంగా కౌన్సిలర్లకు సమాన ప్రాధా న్యతను ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఎన్ఎఫ్‌సీనగ ర్‌లో సీసీ రోడ్డుకు పను లకు శనివారం శంకుస్థాపన చేసేందుకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి వస్తు న్నట్లు చైర్‌పర్సన్ సమా చారం ఇచ్చినట్లు చెప్పారు.

దీంతో వార్డులోని ప్రజలు, మహిళలు, వృద్ధులు ముం దుగానే వచ్చి ఉన్నారని, సాయంత్రం 5 గంటల తర్వా త ముఖ్య అతిథులు రాకుండానే చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్ శంకుస్థాపన చేసినట్లు ఆరో పించారు. బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఉన్న వార్డుల్లో అభివృ ద్ధిని అడ్డుకోవటంతో పాటు శంకుస్థాపనలు, ప్రారం భోత్సవాల్లోనూ చూపుతున్న వివక్షతను మార్చుకో వాలన్నారు. అధికార పార్టీకి చెందిన చైర్‌పర్సన్ పావ ని జంగయ్య యాదవ్‌నిర్వాహకంతోనే ఆకలికి తట్టు కోలేక మహిళలు 5 గంటలు నిరీక్షించి ఇబ్బందులు పడ్డట్లు ఆరోపించారు.

చైర్‌పర్సన్ వివరణ

ఈ విషయమైన చైర్‌పర్సన్‌ను వివరణ కోరగా శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి ఆలస్యంగా రావ డంతో పాటు అత్యవసర పనుల నిమిత్తం వెళ్లిపోవడం వల్లనే ఎన్ఎఫ్‌సీనగర్‌కు రాలేకపోయారని, తనకు ఎలాంటి బేదాభిప్రాయాలు లేవని, తాను అన్ని వార్డు ల్లో పర్యటించి శంకుస్థాపనలు చేసినట్లు చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్ వివరణ ఇచ్చారు.

పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన

ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డు ల్లో రూ.2.20 కోట్ల నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణానికి శనివారం ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీ ర్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో బీ బ్లాక్ అధ్య క్షుడుమహేశ్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మాధవరెడ్డి, కౌన్సిలర్లు వెంకట్ రెడ్డి, రమాదేవి మహిపాల్ గౌడ్, సంగీత ప్రభాకర్ రెడ్డి, నాగజ్యోతి,మల్లేష్, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్యను పరిష్కరిస్తా:ఎమ్మెల్యే

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మల్కాజిగిరి, జనవరి 11: మల్కాజిగిరి డివిజన్‌కృప ఆనంద్ అపార్టుమెంట్స్ అసోసి యేషన్ నాయకులు నీటి సమస్యను పరిష్క రించాలని కోరుతూ బోయిన్‌పల్లిలోని క్యాం ప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖ ర్‌రెడ్డికి శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ కృప ఆనంద్ అపార్టుమెంట్స్ ప్రాంతంలో నీటి సమస్యలు రాకుండా కొత్తగాటవర్ హెడ్ వాటర్ ట్యాంక్ నిర్మించి సమస్యను పరిష్కరి స్తామన్నారు.

అదేవిధంగా ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివి జన్ ప్రొఫెసర్ జయశంకర్ వెల్ఫేర్ అసోసియే షన్ నాయకులు వసంతపురి కాలనీ, రేల్వే శిక్షణ కేంద్రం, బృందావన్ కాలనీల్లో రాత్రి వేల యువకులు గంజాయి తాగుతూ స్థానికు లకు ఇబ్బందులు కలిగిస్తున్నారని ఎమ్మెల్యేకు నాయకులు వినతిపత్రం అందజేశారు. వెంట నే స్పందించిన ఎమ్మెల్యే ఇన్‌స్పెక్టర్ సత్యనా రాయణకు ఫోన్ చేసి వెంటనే చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, చిన్నయా దవ్, నవీన్‌యాదవ్, లక్ష్మణ్, శ్రీధర్, శ్రీధర్, హరిగోపాల్, యాదగిరి రెడ్డి, మో హన్ రెడ్డి, సంతోష్, కృపఆనంద్ అపార్టుమె ట్స్ అధ్య క్షుడు శ్రీనివాస్,అశ్విన్‌కుమార్, రవికిశోర్, వెంకట్, రత్నం, శ్రీనివాస్, సంతోష్ తదిత రులు పాల్గొన్నారు.

లియోనియో ఉద్యోగుల ఆందోళన

శామీర్‌పేట, జనవరి 11 : ఉద్యోగులను భయభ్రాంతులకు గురి చేస్తున్న దామోదర్ రెడ్డి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఎల్ఎంఈయూ ఆధ్వర్యంలో శామీర్‌పేట మండలం బొమ్మరాశిపేటలో ఉన్న లియోనియో ఉద్యోగుల శనివారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ఎంయూ అధ్యక్షుడు రామకృష్ణ రాజు మాట్లాడుతూ కొన్నేళ్లుగా కళ్లెం దామో దర్ రెడ్డి తన అనుచరులతో కలిసి ఉద్యోగులపై దౌర్జన్యం చేస్తున్నారని ఆరోపించారు.ఈ విష యమై పలుమార్లు పోలీస్‌స్టేషన్‌లో కేసులు కూడా నమోదయ్యాయని తెలిపారు. అయినా దామోదర్ రెడ్డి అరాచకాలు ఆగకపోవడంతో కోర్టును ఆశ్రయించామని తెలిపారు. కార్యక్ర మంలో అజయ్ కుమార్, కోమలి, వినయ్, స్రవంతి, శ్రీరామ్, ఉద్యోగులు,సిబ్బంది ఉన్నారు.

ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బండారి, ఆలయ కమిటీ ప్రతినిధులు

ఎమ్మెల్యే బండారిని కలిసిన ఈసీనగర్ హౌసింగ్ సొసైటీ నూతన కమిటీ సభ్యులు

కాలనీల సమగ్రాభివృద్ధికి కృషి:ఎమ్మెల్యే

చర్లపల్లి, జనవరి 11 : నియోజకవర్గ పరిధిలోని కాల నీల సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించి పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. డివిజన్‌కు చెందిన ఈసీనగర్ హౌసింగ్ సొసైటీ నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని శనివారం కలిసి కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసీనగర్‌లో నెలకొన్న సమస్య లను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుం టామన్నారు. అనంతరం కాలనీ హౌసింగ్ సొసైటీ సభ్యులు ఎమ్మెల్యే బండారిని సన్మానించారు. ఈ కార్య క్రమంలో కాలనీ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు శ్రావణ్‌కు మార్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి జగ్గారాజు, ఉపాధ్యక్షు రాలు పద్మిని, కోశాధికారి ఇందిరా, నేమూరి మహేశ్ గౌడ్, ఆనంద్‌రాజుగౌడ్, సత్తిరెడ్డి, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభ్యున్నతికి చేయూనిస్తా

ఉప్పల్:నియోజకవర్గంలోని ఆలయాల అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తామని ఉప్పల్ ఎమ్మెల్యే బండా రి లక్ష్మారెడ్డి అన్నారు. ఉప్పల్ గణేష్‌నగర్‌లోని స్వ యం భూ సంజీవని ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన పూజలు, యాగంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ సలహాదా రులు సంతోష్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, చైర్మన్ హన్మంతు, వైస్‌చైర్మన్ సత్యపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్, జాయింట్ సెక్రటరీ పుల్లారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీలు గణేష్, శేఖర్, కోశాధికారి వెంకటేష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించాలి

ఘట్‌కేసర్ పట్టణంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవంలో పాల్గొన్న డీఆర్‌డీఏ సైంటిస్ట్ యోగేష్, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తదితరులు

ఘట్‌కేసర్,జనవరి 11:విద్యార్థుల్లో నాయ కత్వ లక్షణాలు సేవా దృక్పథాన్ని పెంపొందిం చడానికి ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చేస్తున్న కృషి అభి నందనీయమని డీఆర్‌డీఏ శాస్త్రవేత్త డాక్టర్ యోగేష్ అనారు. ఘట్‌కేసర్ పట్టణంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. శాస్త్రీయ పరి శోధనలు, విద్యారంగంలో విద్యార్థులు ప్ర ముఖపాత్ర పోషించేలా నిరంతరం కృషి చేయాలని ఆయన సూచించారు. అనంతరం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి మాట్లాడు తూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, పట్టుదలతో నిరంతరం కృషి చేయడం ద్వారా ఉన్నత శిఖ రాలు అధిరోహించవచ్చని చెప్పారు.ఈ సంద ర్భంగా విద్యార్థినీవిద్యార్థులు నిర్వహించిన సంస్కృతి కార్యక్రమాలు అందరినీ అలరిం చారు. వివిధ రంగాల్లో అత్యంత ప్రతిభాపా టవాలు ప్రదర్శించిన విద్యార్థులకు బహుమ తుల అందజేశారు.కార్యక్రమంలో డీపీఎస్ చైర్మన్ రాఘవేంద్ర రెడ్డి, డైరెక్టర్లు విజయపాల్ రెడ్డి, రాధికారెడ్డి, ప్రిన్సిపాల్ నీతుగుప్తా, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రైతులను నట్టేట ముంచిన ప్రభుత్వం

అంకుషాపూర్ లోని విజయ పాల కేంద్రాన్ని సందర్శించి రైతులను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి తదితరులు.

ఘట్‌కేసర్, జనవరి 11: తెలంగాణ రాష్ట్రం లోని రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వ నట్టేట ముంచుతున్నదని మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి, మాజీ ఎంపీపీ ఏనుగు సుద ర్శన్ రెడ్డి విమర్శించారు. ఘట్‌కేసర్ మున్సి పాలిటీ అంకుషాపూర్‌లోని విజయపాల సేక రణ కేంద్రాన్ని శనివారం ఆయన సందర్శించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రైతులకు రుణమాఫీ, పంట సాయాన్ని ప్రభుత్వం ఎగవేసిందని విమర్శిం చారు. ప్రభుత్వ విజయపాల సేకరణ కేంద్రం లో పాలు పోస్తున్న రైతులకు డబ్బు లు చెల్లిం చకుండా మనోవేధనకు గురి చేస్తుందన్నారు. ఎన్నికలప్పుడు విజయపాల సేకరణకు అద నంగారూ.5ఇస్తామన్న ప్రభుత్వం నేడు అస లు ఇచ్చే రూ.41ని కూడా సకాలంలోఇవ్వ కుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, దానికి తోడు ఇతర రాష్ట్రాల్లో తక్కువ ధరకే పలు లభిస్తున్నందున తగ్గించే ఆలోచన చేస్తు న్నట్లు తెలిపారు. రైతులకు సత్వరమే బకా యిలు చెల్లించాలని లేనిచో పోరాట పంథాను ఎంచుకునేపరిస్థితివస్తుందని హెచ్చరించారు.

లారీ,ఆటో ఢీకొని కీసరలో ట్రాఫిక్ జామ్

కీసర, జనవరి 11:కీసర ప్రధాన చౌరస్తాలో లారీ, ఆటో ఢీకొనడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. అటు బోమ్మలరామారం నుంచి కుషాయిగూడ వైపు వెళ్తున్న వాహనాలు, ఇటు కుషాయిగూడ నుంచి కీసర వైపు వెళ్తున్న వాహనాలు ఎక్కువ కావడంతో ఒక్కసారిగా భారీ రద్దీ ఏర్పడింది. దీంతో స్థానికులు కల్పించుకొని ట్రాఫిక్‌ను మళ్లించడానికి ప్రయత్నాలు చేశారు. విషయం తెలుసుకున్న సీఐ వెంకటయ్య, ఎస్సై వెంకటేశ్‌లు పోలీసు సిబ్బందితో వచ్చి ట్రాఫిక్‌ను మళ్లించారు.

రంగవల్లులు, సంక్రాంతి సంబురాలు

పీర్జాదిగూడ 24 వ డివిజన్‌లో నిర్వహించిన ముగ్గులపోటీల్లో పాల్గొన్న మహిళలు

నాచారంలో సంక్రాంతి సంబురాల్లో విద్యార్థులు

హబ్సిగూడలో ముగ్గులు వేస్తున్న చిన్నారులు

కీసర: రాంపల్లిదాయరలోని జూబ్లీహిల్స్ స్కూల్‌లో

ఆదిత్యనగర్ విజయాహైస్కూల్‌లో ముగ్గులపోటీలు

మేడ్చల్‌లో లిటిల్‌లిల్లీ స్కూల్‌లో భోగి మంటల చుట్టూ నృత్యాలు చేస్తున్న విద్యార్థులు, టీచర్లు

మేడ్చల్ కలెక్టరేట్ : నాగారం మున్సిపాలిటీ సెరినిటీ పాఠశాలలో..

ఉప్పల్, జనవరి11:అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ లో శనివారం సంక్రాంతి సంబురాలునిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన ప్రదర్శనలు అబ్బురపరిచాయి. హరిదాసులు, గంగిరెద్దులు వేషధా రణలతో చిన్నారులు సందడి చేశారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి, గొబ్బెమ్మలు, గాలిపటా లతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరె క్టర్ శివ్‌కుమార్, కరస్పాండెంట్ కల్పన, నాచారం ప్రధానోపాధ్యాయురాలు నిషాత్ అంజూమ్, ఉన్నారు.

- **కాప్రా:** డివిజన్ పరిధి ఆదిత్యానగర్‌లోని విజ యాహైస్కూల్‌లో సంక్రాంతిని పురస్కరించుకొని విద్యార్థులకు, వారి తల్లులకు రంగోలి ముగ్గుల పోటీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్రకార్య దర్శి మాధవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముగ్గుల పోటీల్లో పాల్గొని గెలుపొందిన వందన, రాధాకృష్ణ స్వప్న, రమ్యలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ నగదు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠ శాల కరస్పాండెంట్ కే.రాజేశ్వర్, డైరెక్టర్ వీణ, హెచ్ ఎం. పద్మావతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- **పీర్జాదిగూడ:** సంక్రాంతి పండుగ పురస్కరించు కుని పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధి 24 డివిజన్లో కార్పొరేటర్ యంపల్ల అనంతరెడ్డి ఆధ్వర్యంలోముగ్గుల పోటీలను నిర్వహించారు. మహిళలు, యువతులు పెద్ద ఎత్తున పాల్గొని రంగు రంగులతో అందమైన రంగ వల్లులను ప్రదర్శించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన వారికి ఆయన కాలనీ ప్రతినిధులతో కలిసి ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.
- **కీసర:** రాంపల్లిదాయరలోని జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాల్లో భాగంగా విద్యార్థులు చేసిన పలు కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకు న్నాయి. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మజారావు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం

పోచారం,జనవరి11:పోచారం మున్సిపాలిటీ అన్నో జిగూడలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు శనివారం చైర్మన్ కొండల్‌రెడ్డి నగదు బహుమతులను అందజే శారు.మొదటి బహుమతిని శిరీష కైవసం చేసుకోగా, రెండో బహుమతిని భవాని,మూడోది శైలజ,నాలుగో బహుమతిని మేఘన అందుకున్నారు.కార్యక్రమంలో కౌన్సిలర్లు,బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

- **మేడ్చల్** : మేడ్చల్ పట్టణంలోని న్యూ లిటిల్ లిల్లీ హైస్కూల్‌లో శనివారం సంక్రాంతి సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో సంప్రదాయ దుస్తులు ధరించిన విద్యార్థి నులు, టీచర్లు భోగి మంటల చుట్టూ నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా సంబురాలను జరుపుకున్నారు. అంతకు ముందు విద్యార్థినులకు ముగ్గుల పోటీలను నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలోపాఠశాల చైర్‌పర్సన్ మంజుల ప్రకాశ్ పాల్గొన్నారు.

ఘనంగా కుడారై ఉత్సవాలు

ఘట్‌కేసర్, జనవరి 11: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఎదులాబాద్‌లోని శ్రీగోదా సమేత శ్రీమన్నారు రంగనాయక స్వామి ఆలయంలో కుడారై ఉత్సవాలను శనివారం వైభవంగా నిర్వహించారు. ఉదయం తిరుప్పావై ఆల కించి అభిషేకాలు జరిపారు. 108 ఇత్తడి, 54 వెండి గంగాళ్లల్లో పాయసాన్ని గోదారం గనాయక స్వామికి నివేదించారు. అనంతరం అమ్మవారికి భక్తులు ఒడిబియ్యం, పట్టు వస్త్రా లు సమర్పించారు.ఈసందర్భంగా మంగళహారతి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు టీపీ లక్ష్మణాచార్యులు, రాజగోపాలాచార్యులు, అనం త సేనామాచార్యులు, పురుషోత్తమాచార్యులు, అచ్యుతాచార్యులు, శ్రీవాత్సవా చార్యులు, శ్రీపతి చార్యులు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎదులాబాద్ శ్రీమన్నారు రంగనాయకస్వామి ఆలయంలో కుడారై ఉత్సవాలు నిర్వహిస్తున్న ఆలయ పూజారులు, పాల్గొన్న భక్తులు.

దాడి ఘటనపై ఫిర్యాదు

మేడ్చల్, జనవరి 11: మట్టి తరలింపు విషయంలో తలెత్తిన గొడవలో ఒక వ్యక్తిపై దాడి జరిగిన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టే షన్ పరిధిలో కండ్లకోయలో జరిగింది. పోలీసులు, బాధితుల కథనం ప్రకారం....గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయ లోని ఐటీ పార్కు పనుల్లో భాగంగా బెంగళూరుకు చెందిన కంపెనీ మట్టి తరలింపును టెండర్‌ను పొందింది. ఆ కంపెనీ మట్టి తరలింపును గంగాధర్ సబ్‌కాంట్రాక్ట్ తీసుకున్నాడు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీకి చెందిన ఆనంద్‌కు తన టిప్ప ర్లను మట్టి నింపే విషయంలో కాంట్రాక్టర్ గంగాధర్‌తో గొడవ తలెత్తింది. దీంతో తన అనచరులతో కలిసి ఆనంద్‌పై దాడి చేశా డు. తీవ్రంగా గాయపడిన ఆనంద్‌ను చికిత్స నిమిత్తంగా దవా ఖానకు తరలించారు. అయితే మట్టి తరలింపు విషయంలో మైనింగ్ శాఖ అనుమతి లేనట్టు తెల్సింది. ఆనంద్ కుటుంబీ కులు మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

పాత పెన్షన్ స్కీమ్‌ను పునరుద్ధరించాలి

నేరేడ్‌మెట్, జనవరి 11: రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం సఫిల్‌గూడ రైల్వే పెన్షనర్స్ కార్యాల యంలో కార్యదర్శి కే. నారాయణ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత పెన్షన్ స్కీమ్ పునరుద్ధరణ చేయాలని, పెన్షనర్స్‌కు కొన్ని బ్యాంక్‌లు డీఏ ఏరియర్స్ ఆలస్యంగా ఇస్తున్నారని, 65 సంవ త్సరాలు నిండిన వారికి పెన్షన్ అందజేయాలని కోరుతు న్నారు, ప్రతి సంవత్సరం మెడికల్ క్యాంపు పెట్టి పెన్షనర్స్‌కు మెడికల్ చెకప్ చేయించాలని కోరారు. అనంతరం బాబారా వును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యాసాగర్‌రావు,సనత్,సాయిబాబా, నాగేశ్వర్‌రావు, రమణ, సుశీల తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు కబ్జాకు యత్నం.. కాలనీవాసుల నిరసన

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 11: రోడ్డును కబ్జా చేసేందుకు కబ్జాదారులు యత్నిస్తున్నారని కాలనీ వాసులు రోడ్డెక్కి ధర్నా చేపట్టిన ఘటన నాగారం మున్సిపాలిటీలో శనివారం చోటుచే సుకుంది. నాగారం పట్టణంలోని సర్వే నంబర్ 148లో 15 ఏండ్లుగా రాజిరెడ్డినగర్ పేరుతో కాలనీని ఏర్పాటు చేసుకొని 40 కుటుంబాలు నివాసం ఉంటున్నామని కాలనీ వాసులు తెలిపారు. గత కొన్ని రోజులుగా రాజేందర్ రెడ్డి అతని అనుచ రులు కాలనీలోని కాంపౌండ్ వాల్‌ను కూలగొట్టి రోడ్డును కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని కాలనీ వాసులు ధర్నా నిర్వ హించారు. భయభ్రాంతులకు గురి చేస్తున్నారని కీసర పోలీసు స్టేషన్‌లో, మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేశామని, ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోవాలని అన్నారు. తమ రోడ్డు కబ్జాకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరారు.

అభివృద్ధి కోసం ఉద్యోగులు పనిచేయాలి

పోచారం: ఐక్యత, అభివృద్ధి కోసం ఉద్యోగులు పనిచేయా లని ఎక్సైజ్ శాఖలోని ఎస్సీ కులాల ఉద్యోగుల సంఘం అభి ప్రాయ పడింది. పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ఎస్సీ ఉద్యోగుల ఐక్య వేదిక సమావేశం శని వారం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ఎస్సీ ఉద్యోగల అడహక్ కమిటీని ఏర్పాటు చేశారు. ఎక్సైజ్ శాఖ కరీంనగర్ డిప్యూటీ కమిషనర్ డేవిడ్ రవికాంత్, రంగారెడ్డి జిల్లా డిప్యూటీ కమిషనర్ దశరథ్, కరీంనగర్ అసిస్టెంట్ కమి షనర్ వరప్రసాద్, వరంగల్ జిల్లా ఎక్సైజ్ సూపరెంటెడ్ అరుణ్ కుమార్‌ల ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. త్వరలో రాష్ట్ర స్థాయి పూర్తి కమిటీని ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.